# ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది: 26.07.2026** **సమయం:13.10 గంటలు**

## ముఖ్యాంశాలు

1. మన వీర సైనికుల అద్భుతమైన ధైర్యాన్ని గుర్తు చేస్తూ ఈరోజు జరుపుకుంటున్న 'కార్గిల్ విజయ్ దివస్' దేశ ప్రజల్లో గర్వాన్ని నింపుతుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.
2. తెలంగాణలోని పోచంపల్లి చేనేత కార్మికుల నైపుణ్యాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ఆకాశవాణిలో ప్రసారమైన తన మన్ కీ బాత్ 136వ ప్రసంగంలో ప్రస్తావించారు.
3. సిద్దిపేట జిల్లాలోని కొమురవెల్లి పుణ్యక్షేత్రం రైల్వే స్టేషన్‌ను కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు ప్రారంభించనున్నారు.
4. ప్రాంతీయ వాతావరణ కేంద్రం ఈరోజు మెదక్, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, 12 జిల్లాలకు యెల్లో అలర్ట్ ను జారీ చేసింది.

..................................................................

**ఎంకెబి కార్గిల్ విజయ్ దివస్**

మన వీర సైనికుల అద్భుతమైన ధైర్యాన్ని గుర్తు చేస్తూ ఈరోజు జరుపుకుంటున్న 'కార్గిల్ విజయ్ దివస్' మనలో గర్వాన్ని నింపుతుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. కార్గిల్‌లోని ఎత్తైన శిఖరాలు, కఠినమైన వాతావరణం, శత్రువుల సవాళ్లను మన వీర సైనికుల ధైర్యం అధిగమించిందన్నారు. ప్రధానమంత్రి తన మనసులోని మాటను ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం 136 వ సంచిక ఈ ఉదయం ఆకాశవాణిలో ప్రసారం అయ్యింది. సైనికుల ఖ్యాతిని ఇనుమడింపజేసేలా ఢిల్లీలో ఈనెల 14న మొదలైన ప్రత్యేక 'శౌర్య విజయ

యాత్ర' కార్గిల్ యుద్ధ స్మారక చిహ్నం వరకు చేరుకుంటుందని, దీని సందేశం "ఒకే ప్రయాణం, ఒకే దేశం, ఒకే వందనం." అని ప్రధానమంత్రి స్పష్టం చేశారు.

**బైట్ - ఎంకెబి కార్గిల్**

.... డెస్క్

**ఎంకెబి విక్రమ్ 1, డీఆర్డీవో**

గత ఆదివారం విజయవంతంగా నిర్వహించిన విక్రమ్-1 ప్రయోగం భారత అంతరిక్ష రంగానికి చెందిన చారిత్రాత్మక క్షణానికి సాక్ష్యంగా నిలిచిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ప్రైవేట్ రంగం అభివృద్ధి చేసిన భారతదేశపు మొట్టమొదటి ఈ రాకెట్ ను ఊహించడానికే కష్టమైన కలను, మన యువ ఆవిష్కర్తలు సాకారం చేసి చూపించారని చెప్పారు. యువత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అంతరిక్ష విభాగంలో ప్రైవేటు రంగానికి అవకాశాలు కల్పించామని, ఆ అవకాశాల ఫలితాలను ప్రపంచం ఈ రోజుచూస్తోందని నరేంద్రమోదీ హర్షం వ్యక్తం చేశారు.

**బైట్ - ఎంకెబి విక్రమ్**

అలాగే, 75 శాతానికి పైగా స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ఐఎన్ఎస్ మహేంద్రగిరిని కూడా భారత నౌకాదళంలోకి ఇటీవలే చేర్చామని ప్రధానమంత్రి గుర్తు చేశారు. సాంకేతిక సామర్థ్యాలను బలోపేతం చేసుకుంటూ.. ఈ ఆధునిక యుద్ధనౌకను భారతదేశంలోనే రూపకల్పన చేసి, నిర్మించారని తెలిపారు. రెండు మూడు రోజుల కిందటే కుశ క్షిపణిని కూడా డిఆర్డిఓ విజయవంతంగా పరీక్షించిందని మోదీ కొనియాడారు.

.... డెస్క్

**ఎంకెబి 'క్యాచ్ ది రెయిన్'**

ప్రతి వర్షపు బొట్టును కాపాడాలంటూ 'క్యాచ్ ది రెయిన్' ప్రచారం గురించి గత మన్ కీ బాత్ లో ఇచ్చిన పిలుపు మేరకు.. . పాలక సంస్థలు, సామాజిక సంస్థలు అనే తేడా లేకుండా ప్రతిచోటా ప్రజలు ఉత్సాహంగా ముందుకు రావడం చాలా సంతోషం ఇచ్చిందని ప్రధానమంత్రి

పేర్కొన్నారు. మధ్య ప్రదేశ్‌లోని సీధీ జిల్లాలో దాదాపు 1,500 చెరువులను నిర్మించారని తెలిపారు. మహారాష్ట్రలోని నాసిక్లోపెద్ద మొత్తంలో నీటిని నిల్వ చేసే సామర్థ్యాన్ని అభివృద్ధి చేశారని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాలలో అన్ని గ్రామ పంచాయతీలు ఈ ప్రచారంలో చేరాయని చెప్పారు. ఛత్తీస్‌గఢ్‌లోని కోర్బా, ఒడిశాలోని భువనేశ్వర్ తో పాటు.. ఆంధ్రప్రదేశ్ లోని విజయనగరంలో కూడా ఈ ప్రచారం ద్వారా ప్రోత్సాహకరమైన ఫలితాలు కనిపిస్తున్నాయని ప్రధానమంత్రి తెలిపారు.

**బైట్ - ఎంకెబి క్యాచ్ ది రెయిన్**

....డెస్క్

**ఎంకెబి పివి సింధు**

బ్యాడ్మింటన్‌లో జపాన్ ఓపెన్ టైటిల్ గెలుచుకొని రికార్డు సాధించిన తొలి భారతీయురాలిగా నిలిచిన పీవీ సింధు సాధించిన ఘనతకు యావత్ దేశం గర్విస్తోందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. భారత మహిళల క్రికెట్ జట్టు కూడా లండన్‌లోని లార్డ్స్ స్టేడియంలో తన తొలి టెస్ట్ మ్యాచ్‌ను గెలుచుకోవడం చారిత్రాత్మక విజయం అన్నారు.

**బైట్ - ఎంకెబి పివి సింధు**

....డెస్క్

**ఎంకెబి చేనేత**

తెలంగాణలోని పోచంపల్లి చేనేత కార్మికుల నైపుణ్యాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ఆకాశవాణిలో ప్రసారమైన తన మన్ కీ బాత్ 136వ ప్రసంగంలో ప్రస్తావించారు. చేనేత మగ్గంపై తయారైన ప్రతి వస్త్రం ఒక ప్రాంతం, ఒక సమాజం, ఆయా ప్రాంతాల ప్రజల కథలను వెలుగులోకి తెస్తుందన్నారు. పోచంపల్లి నుండి పాట్నా వరకు, కుథంపల్లి నుండి కచ్ వరకు దీనికి లెక్కలేనన్ని ఉదాహరణలు ఉన్నాయని ప్రధానమంత్రి అన్నారు. కొందరు పోచంపల్లి ఇకత్ అందమైన సంప్రదాయాన్ని ముందుకు తీసుకువెళుతుంటే, మరికొందరు మహిళా నేత

కార్మికులను ఏకం చేసి 'ఉన్ని' ఉత్పత్తులను సృష్టిస్తున్నారని చెప్పారు. ఇది మన తల్లులకు, సోదరీమణులకు ఉపాధిని కూడా కల్పిస్తోందని ప్రధాని హర్షం వ్యక్తం చేశారు.

**బైట్ - ఎంకెబి చేనేత**

ఇలాంటి కళాకారులను ప్రోత్సహించడం ద్వారా మన నేత కార్మిక మిత్రులను గౌరవిస్తూ.. 'వోకల్ ఫర్ లోకల్' స్ఫూర్తిని మరింత బలోపేతం చేద్దామని నరేంద్రమోదీ పిలుపునిచ్చారు.

.... డెస్క్

**ఎంకెబి కిషన్ రెడ్డి**

సికింద్రాబాద్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ప్రజలతో మమేకమవుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అత్యంత ప్రజాదరణ పొందిన 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని స్థానిక కార్యకర్తలు, ప్రజలతో కలిసి వీక్షించారు.

.....డెస్క్

**'మన్ కీ బాత్'లో పోచంపల్లి**

ప్రధాని నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి చేనేతను ప్రస్తావించడం పట్ల పోచంపల్లి వాసులు ఆకాశవాణితో మాట్లాడుతూ హర్షం వ్యక్తం చేశారు.

**బైట్లు....**

**...పీటీసీ - యాదాద్రి**

**మన్ కీ బాత్ స్పందన**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని విన్న పలువురు ఆకాశవాణికి తమ స్పందనను తెలియజేశారు.

**BYTES**

**ANNOUNCEMENT**

ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రసంగానికి తెలుగు అనువాదం ఈ రాత్రి 8 గంటలకు పునః ప్రసారమవుతుంది.

**రైల్వేస్టేషన్**

సిద్దిపేట జిల్లాలోని కొమురవెల్లి పుణ్యక్షేత్రం రైల్వే స్టేషన్‌ను కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ లు ఈరోజు ప్రారంభించనున్నారు. కొమరవెల్లి మల్లన్న ఆలయాన్ని సందర్శించే యాత్రికుల సౌకర్యార్థం, ఇటీవల వేసిన మనోహరాబాద్ – సిద్దిపేట కొత్త రైలు మార్గంలో ఈ కొత్త రైల్వే స్టేషన్ నిర్మించారు. సుమారు 6 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కొమరవెల్లి పుణ్యక్షేత్రం రైల్వే స్టేషన్‌లో హై లెవెల్ ప్లాట్ ఫారమ్ తో పాటు ప్లాట్ ఫారమ్ పై కప్పు, ప్రయాణికులు వేచి ఉండే గది, ప్లాట్‌ఫారమ్‌పై తాగునీటి కుళాయిలు మొదలైన సౌకర్యాలు ఏర్పాటు చేశారు. కొమురవెల్లి పుణ్యక్షేత్రం రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవ సందర్భంగా సిద్దిపేట – సికింద్రాబాద్ డెమూ రైలును కేంద్ర మంత్రులు, రైల్వే అధికారులు జెండా ఊపి ప్రారంభిస్తారు.

**....పీటీసీ - సిద్దిపేట**

**వేముల వాడ నిధులు**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులకు ఇప్పటికే 2024-25 బడ్జెట్లో 100 కోట్ల రూపాయలు కేటాయించగా.. నిన్న మరో 94 కోట్ల పైచిలుకు నిధులు విడుదల చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆకాశవాణితో మాట్లాడుతూ...

**శాసనసభ్యులు బైట్ - ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.....**

**....పీటీసీ - సిరిసిల్ల**

**వాతావరణం**

రాష్ట్రంలోని మెదక్, రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈ రోజు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని ప్రాంతీయ వాతావరణ కేంద్రం ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది. అలాగే, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, కామారెడ్డి సహా 12 జిల్లాల్లో ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని యెల్లో అలర్ట్ జారీ చేసింది.

**....పీఎస్**

**విజయ్ దివస్**

కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా పరేడ్ గ్రౌండ్స్ లోని వీరుల సైనిక స్మారకం వద్ద బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్ రావు అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్గిల్ విజయ్ దివస్ మన భారత సైన్యం అజేయ ధైర్యానికి, అసమాన పరాక్రమానికి ప్రతీక అని కొనియాడారు. దుర్భేద్యమైన శిఖరాలపై వీర జవాన్లు ప్రాణాలను పణంగా పెట్టి త్రివర్ణ పతాక గౌరవాన్ని నిలబెట్టారని తెలిపారు. మాతృభూమి రక్షణలో ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలు ప్రతి భారతీయుడిలో, ముఖ్యంగా యువతలో తరతరాల పాటు దేశభక్తిని, జాతీయ సేవాభావాన్ని నింపుతూనే ఉంటాయని స్పష్టం చేశారు.

**.....డెస్క్**

**గవర్నర్**

కుటుంబాన్ని సమర్ధంగా నడిపించే తల్లే కుటుంబానికి నిజమైన సీఈఓ అని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. హైదరాబాద్‌లోని లోక్ భవన్‌లో నిర్వహించిన 'ది సీఈఓ షీ నెవర్ న్యూ షీ వాజ్' పుస్తకావిష్కరణ, హైదరాబాద్ స్టార్టప్ ఎకోసిస్టమ్ అవార్డ్స్–2026 కార్యక్రమంలో గవర్నర్ పాల్గొన్నారు. మంచి పుస్తకాల పఠనం వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుందని, యువత చెడు సోషల్ మీడియా వ్యసనాలకు దూరంగా ఉండి సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ స్టార్టప్ ఎకోసిస్టమ్ అవార్డ్స్–2026లో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన 16 మందికి పురస్కారాలు అందజేశారు.

...._డెస్క్

**పొంగులేటి**

రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం వెనుకబడిపోయిందన్న ప్రచారంలో నిజం లేదని రాష్ట్ర హౌసింగ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గత రెండున్నరేళ్లలో రియల్ ఎస్టేట్ రంగం 15 నుంచి 20 శాతం, ప్లాట్ల విక్రయాలు దాదాపు 40 శాతం పెరిగాయని తెలిపారు. హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతోందని చెప్పారు. భూభారతి చట్టంతో భూములకు భద్రత కల్పిస్తున్నామని, పేదల కోసం తొలి విడతలో లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి వెల్లడించారు.

....డెస్క్

**ప్రారంభానికి సిద్ధం**

ములుగు జిల్లాలో  63 కోట్ల 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ప్రారంభానికి సిద్ధమవుతోంది. ఇప్పటికే 90 శాతం నిర్మాణ పనులు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. కలెక్టర్, అదనపు కలెక్టర్ల నివాస భవనాల నిర్మాణం కూడా చివరి దశకు చేరుకుంది. జాతీయ రహదారి నుంచి నాలుగు లేన్ల రహదారి, సెంట్రల్ లైటింగ్, మురుగునీటి కాల్వల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఆవరణలో పచ్చదనం పెంపు, సుందరీకరణ పనులు చేపడుతున్నారు. త్వరలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా కలెక్టరేట్ సముదాయంతో పాటు ఇతర అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

...డెస్క్

**మొక్కలు**

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవంలో భాగంగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ లక్ష కుటుంబాలకు ఉచితంగా ఐదు మొక్కలు పంపిణీ చేయనుంది. ప్రతి కుటుంబానికి మూడు పండ్ల మొక్కలు, రెండు ఔషధ లేదా అలంకరణ మొక్కలు అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలు, రోటరీ, లయన్స్ క్లబ్‌లు, కాలనీ

వెల్ఫేర్ అసోసియేషన్లు పాల్గొనవచ్చని హెచ్ఎండీఏ హార్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ చక్రపాణి తెలిపారు.

....డెస్క్

**కార్గిల్**

ఈరోజు దేశంలో కార్గిల్ విజయ్ దివస్‌ను ఘనంగా నిర్వహిస్తున్నారు. 1999 జూలై 26న 'ఆపరేషన్ విజయ్' ద్వారా పాకిస్తాన్ చొరబాటుదారులను భారత సైన్యం తరిమికొట్టి కార్గిల్ యుద్ధంలో విజయం సాధించింది. మే నుంచి జూలై వరకు జరిగిన ఈ యుద్ధంలో టైగర్ హిల్‌తో పాటు కీలక శిఖరాలను భారత సైన్యం తిరిగి స్వాధీనం చేసుకుంది. దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ దేశవ్యాప్తంగా నివాళుల కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

....డెస్క్